GOWRA LEASING & FINANCE LIMITED
CIN : L65910TG1993PLC015349
Regd. Office : No.501, 5th Floor, Gowra Grand, Behind Gowra Plaza, 1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad – 500003 ◘ Tel.040-27843086, 27843091
E-mail : info@gowraleasing.com ◘ Website: www.gowraleasing.com

04 September, 2020

The General Manager
Corporate Relations Department
BSE Limited
Phiroze Jeejeebhoy Towers
Dalal Street
Mumbai- 400 001

Dear Sir/Madam,

Sub: Newspaper Advertisement for 27th Annual General Meeting (AGM), under Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

Ref: Scrip Code: 530709

With reference to the captioned subject, we would like to inform you that, in accordance with Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Company has published advertisement in Business Standard (English) and Nava Telangana (Telegu), newspapers on 04th September, 2020, for the purpose of 27th AGM, e voting, Book Closure, Record Date and Annual Report for the financial year 2019-20.

Further, in terms of Regulation 30 and other applicable regulations, if any, of the SEBl (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we are enclosing herewith a copy of each of the aforesaid newspaper clippings of the advertisement published on 04th September, 2020.

Please take the same on record.

Thanking You,

Yours Faithfully,
For Gowra Leasing & Finance Limited

Sd/-

(Zafar Imam Khan)
Company Secretary

Encl.: as above

ప్రయోగాత్మకంగా ప్రత్యక్ష విచారణ

• హైకోర్టు నిర్ణయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర హైకోర్టు ప్రయోగాత్మకంగా ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకూ ప్రత్యక్ష విచారణ చేయాలని నిర్ణయించింది. కరీంనగర్ జ్యుడిషియల్ జిల్లాల్లోనూ కూడా భౌతికంగా కేసుల విచారణ చేపట్టనుంది. మిగిలిన జిల్లాల్లో ఈనెల 21 వరకూ లాక్‌డౌన్ కొనసాగుతుంది. అంతే అత్యవసర కేసుల్ని వీడియో కాన్ఫరెన్స్‌లో విచారణను కొనసాగిస్తుంది. హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డిలతో కూడిన ధర్మాసనం, న్యాయమూర్తులు జస్టిస్ పి నవీన్‌రావు, జస్టిస్ చల్లా కోదండరామ్, జస్టిస్ షమీమ్ అక్తర్, జస్టిస్ జి శ్రీదేవిలతో కూడిన నాలుగు సింగిల్ బెంచ్‌లు భౌతికంగా కేసులను విచారిస్తాయి. మిగిలిన జడ్జీలు ఆన్‌లైన్‌లో ఈ నెల 21వ తేదీ వరకూ వీడియో కాన్ఫరెన్స్‌లో కేసుల విచారణ విధానాన్ని కొనసాగిస్తారు అని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కరోనా వైరస్ కట్టడికి అనుసరించాల్సిన జాగ్రత్తలన్నీ తీసుకుంటేనే కోర్టు కేసు ఉన్న న్యాయవాదిని కోర్టు హాల్లోకి అనుమతిస్తారని చెప్పారు. న్యాయవాదుల ఇండ్ల వద్ద ఆన్‌లైన్‌లో కేసుల్ని విచారణ వసతులు లేనివాళ్లు హైకోర్టులో ఆన్‌లైన్ కంట్రోల్ రూమ్, సికింద్రాబాద్‌లోని జ్యుడిషియల్ అకాడమీల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు కొనసాగుతున్నారు. కేసుల్ని ఆన్‌లైన్ ఫైలింగ్‌తోపాటు భౌతిక ఫైలింగ్ కూడా స్వీకరిస్తారనీ, అత్యవసర కేసుల్ని ఆన్‌లైన్‌లో ఫైలింగ్ చేయాలనీ, ఫిజికల్ ఫైలింగ్‌లో ఇచ్చే పత్రాలను డిజిన్‌ఫెక్ట్ చేసి 48 గంటల తర్వాత స్వీకరిస్తారని ఆయన చెప్పారు. ఫైనల్ హియరింగ్, పెండింగ్ కేసుల్ని ఫిజికల్ కోర్టుల్లో, అడ్మిషన్లు, స్పెషల్ మెన్షన్ (ప్రత్యేక వినతులు) మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్‌లో విచారణ చేస్తారు. ఈ విధానంపై మరోసారి హైకోర్టు సమీక్షించి 11 తర్వాత ఏ విధంగా కోర్టులు పని చేసేదీ నిర్ణయిస్తుంది.

పీవీపీని 14 వరకు అరెస్టు చేయరాదు

హైకోర్టు ఆదేశం

బంజారాహిల్స్ పోలీసులు పెట్టిన కేసులో పారిశ్రామికవేత్త ప్రసాద్ వి పొట్లూరి (పీవీపీ)ని ఈనెల 14 వరకూ అరెస్ట్ చేయరాదని న్యాయమూర్తి జస్టిస్ పి కేశవరావు గురువారం ఆదేశాలు జారీ చేశారు. గతంలోని ఈ ఉత్తర్వులను పొడిగించారు. పీవీపీపై బంజారాహిల్స్ పోలీసులు పెట్టిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని క్వాష్ పిటిషన్, పోలీసులు పెట్టిన కేసులో ఏ చర్యలు తీసుకోవద్దని రెండో రిట్, ముందస్తు బెయిల్ మంజూరుకు మూడో రిట్ వేశారు. వీటి తరపున సీనియర్ లాయర్లు నిరంజన్‌రెడ్డి, దమ్మాలపాటి శ్రీనివాస్, వేదుల వెంకటరమణ వాదించారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పీవీపీని బిల్డరని పేర్కొన్నారని, హైకోర్టు పత్రాల్లో రక్షణ రియల్టర్స్ డెవలపర్ చెంచు రామకృష్ణను బిల్డర్‌గా పేర్కొన్నారని వేదుల చెప్పారు. ఒక కేసులో మూడు రిట్లు ఎలా వేస్తారని పీపీ ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు.